RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 260 పేజీలు - 08 శనివారం 15 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి
- జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 14:భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వాతంత్య దినోత్సవ వేడుకలతో మిగతా2లో...

## ఫూలే విధానాలతో

# ముందుకెళ్తున్నాం

- 'ఫీజు' కోసం ఏటా రూ.2,400 కోట్లు
- దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే విద్యార్థుల ఖాతాల్లో జమ
- పిల్లలను కుల వృత్తులకే పరిమితం చేసేందుకు యత్నించిన బీఆర్ఎస్
- ఫూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14: మహాత్మా జ్యోతిబా ఫూలే విధానాలతో తమ ప్రభుత్వం ముందుకెళుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం విద్యార్థులెవరూ ఇబ్బంది పడకుండా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ముందుగానే రూ.2,400 కోట్లను కేటాయించామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ విద్యార్థికి నెల రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని భరోసానిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ సమీపంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో

మిగతా2లో...



## బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

- భౌతికి కాయం వద్ద నివాళులు

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14: అనారోగ్యంతో మరణించిన తన బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళు లర్పించారు. ఎర్రవల్లి నుంచి నేరుగా సుచిత్రలోని

మిగతా2లో...

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం
- మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలకు రూ. 2,100 కోట్ల అంచనా

---

- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం






## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

- పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14: కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం మిగతా2లో...

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు
- నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14: ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్థాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రా గస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదా రులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫ రాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు మిగతా2లో...

## రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత




## సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శ




# నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



# పూలే విధానాలతో ముందుకెళ్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పిల్లలను ఆయా కులవృత్తులకే పరిమితం చేసేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అందుకు భిన్నంగా ఆయా వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదివేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. అంటరానితనం, ఆకలికేకలు, మూఢ నమ్మకాలు, మహిళకు చదువు అనేది ఊహకందని కాలంలోనే పూలే చదువుకోవటమేగాక, తన సతీమణిని కూడా చదివించారని సీఎం గుర్తు చేశారు. చదువు విలువ తెలిసిన పూలే దంపతులు భవిష్యత్తును ముందుగానే ఊహించి, చిరస్మరణీయులయ్యారని కొనియాడారు. కుల నిర్మూలనకు సామాజిక చైతన్యం అవసరమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాల పిల్లలు వేర్వేరుగా కుండా ఒకే దగ్గర చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూపకల్పన చేయబోతోందని తెలిపారు. చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అలాంటి వారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాల్లో అవకాశాలను ఇప్పించే బాధ్యత తమదని ప్రకటించారు. క్రీడల్లో రాణించే వారికి నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణాయేనని చెప్పారు. 1931లో బ్రిటీష్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత మళ్లీ కులగణన చేసిన ప్రభుత్వం కూడా తమదేనని వివరించారు. శాస్త్రీయ సర్వేతో బలహీనవర్గాల లెక్కలు తేల్చి కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరామని అన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, కోర్టుల ద్వారా ఆపాలని ప్రయత్నించినా, అసెంబ్లీలో ఆటంకాలు సృష్టించినా తాము వెనకడుగు వేయలేదన్నారు.గొప్పలు చెప్పుకునే మోడీ గుజరాత్ లో వర్గీకరణను అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కుల సర్వే చేయడాన్ని తాము తప్పనిసరి చేశామన్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిస్తున్నట్టు తెలిపారు. 'చదువు తలరాతను మారుస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. దేశ ప్రతిష్టను ప్రపంచంలో పెంచుతుంది. పూలే చెప్పిందిదే. నాణ్యమైన విద్యనందించే బాధ్యత నాదే. తల్లిదండ్రు లకు భారం కానివ్వకుండా విద్యార్థులు చదివినంత మేరకు చదివించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం...' అని సీఎం హామీ ఇచ్చారు. ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు విహెచ్, కేకే, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు.

# నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14:** నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ। ÷ూబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ూఅ:ం) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన ప్రక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷-లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.



# రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళ్తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

# తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

- పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14:** తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. 2026 స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి. సత్యా రావు, కే. సందీప్ కుమార్, జే. వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో తెలంగాణ నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఇక పోలీసు విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. దీంతో తెలంగాణ పోలీసు శాఖకు ఈసారి మొత్తం 15 పతకాలు దక్కాయి.ప్రతి ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్, పౌర రక్షణ, కారాగార సేవల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటిస్తుంది. వీరత్వానికి గ్యాలంట్రీ మెడల్, అత్యుత్తమ దీర్ఘకాల సేవలకు విశిష్ట సేవా పతకం, ప్రతిభావంతమైన సేవలకు మెరిటోరియస్ సర్వీస్ మెడల్ అందిస్తారు.

# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

యవాత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభ్‌లో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు మనదేశంలోనే జరుగుతున్నాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14:** పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీంకొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను కూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో రాహుల్‌పై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకున్నట్టు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలాలో పర్యటిస్తుండగా రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు.అయితే, రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే లాయర్.. రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు.స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనికి యూపీ ప్రభుత్వం బదులిస్తూ ఒక అఫిడవిట్ సమర్పించింది. ఈ కేసులో రాహుల్ గాంధీపై 153 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదైందని, దీనిపై విచారణ జరిపేందుకు అవసరమైన అనుమతుల్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తీసుకోలేదని సుప్రీంకోర్టు గుర్తించింది. యూపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఈ వివరణ ఉంది. దీంతో రాహుల్ గాంధీపై నమోదైన పిటిషన్‌పై విచారణకు అర్హత లేదని భావిస్తూ.. సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టివేసింది. ఇదే సమయంలో.. స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన అంశాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని రాహుల్‌కు సూచించింది.

# బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్న కేసీఆర్ నివాళులు అర్పించిన అనంతరం శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు.
ఆయన వెంట కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.

# సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 14:** తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్దిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనై నా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది. జిల్లాల్లో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస్‌ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

# స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు**

**మోడల్ స్కూల్ నుంచి హైవే వరకు సీసీ రోడ్డు నిర్మించాలి**

**అసెంబ్లీలో విద్యార్థుల సమస్యలను ప్రస్తావించాలి: ఎస్ఎఫ్ఐ**



**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 14:** విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకుపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించే కళాశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి, పెండింగ్ బకాయిల విడుదలకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరినట్లు తిగుళ్ల శ్రీనివాస్ తెలిపారు.అదేవిధంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నుంచి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మట్టి రోడ్డు ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాల సమయంలో రాకపోకలు మరింత కష్టతరంగా మారుతున్నాయని తెలిపారు.విద్యార్థుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని మోడల్ స్కూల్ నుంచి హైవే వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. ఈ సమస్యను కూడా అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుర్వి అరవింద్, సాత్విక్, శ్రీశాంత్, అజయ్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

**జనావాసాలు, పాఠశాలలకు దూరంగా ఏర్పాటు చేయాలి**

**మున్సిపల్ చైర్మన్‌కు అంకిరెడ్డిగూడెం గ్రామస్థుల వినతి**





**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 14:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల నుంచి సేకరించే చెత్తను అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 326లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి నిల్వ చేయడానికి చేపడుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అంకిరెడ్డిగూడెం గ్రామస్థులు శుక్రవారం ఆందోళన చేపట్టారు.లింగోజిగూడెం రెవెన్యూ పరిధిలోని స్మశాన వాటిక పక్కన, కాంశెట్టి పెంటయ్య బావి నుంచి బిస్కెట్ల కంపెనీ వెనుక భాగం వరకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి పనులు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే దుర్వాసన, దోమలు, ఈగలు, కాలుష్యంతో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జనావాసాలు, పాఠశాలలకు కనీసం రెండు కిలోమీటర్ల దూరంలోనే డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రాంతంలో నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగని ప్రత్యామ్నాయ ప్రాంతానికి డంపింగ్ యార్డ్‌ను తరలించాలని కోరారు.అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది గ్రామస్థులు, మహిళలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా మున్సిపల్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొగు దాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.గ్రామస్థుల వినతిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డంపింగ్ యార్డ్‌ను ఇతర ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకుంటామని, రెండు గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి సత్తయ్య గౌడ్, బత్తుల అనూష, దొడ్ల అండాలు, రాపోలు రేణుక, యాట శంకరయ్య, పర్ని శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల సెట్టయ్య గౌడ్, పర్నే శ్రీధర్ రెడ్డి, భీమగోని మల్లేశం గౌడ్, కాకులారం సంజీవరెడ్డి, ఎర్రగోని శ్రీనివాస్, మోడెపు పెంటయ్య, మోడెపు జంగయ్య, రాపోలు మల్లేష్, పెండెం లక్ష్మి, ముద్దం భారతి, ముద్ద మంజుల, బొడిగె అమృత, గంగిరెడ్డి మంజుల, కళావతి, గంగిరెడ్డి అండాలు, సుర్వి రాములు, పల్సం అంజయ్య గౌడ్, సుర్వి నరసింహ, ముద్ద మల్లయ్య గౌడ్, పందుల మనీ కుమార్, గణేష్, ముద్దం నరసింహ, పర్ని నర్సిరెడ్డి, సత్తిరెడ్డి, కోటయ్య, అంజిరెడ్డి, యాదయ్యతో పాటు గ్రామ యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఆగస్టు 17 నుంచి మండల ప్రజావాణి..**

**ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు:జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు- 14:** మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ (సోమవారం) నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు.మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు. 1ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు, అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. మండల ప్రజావాణి ప్రారంభం, నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డీసీఓ గంగాధర్, డీఎస్ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం భూముల రి సర్వే తీరును పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్

**- వెంకటాపురం సర్పంచ్ జాటోత్ కవిత -అఖిల్.**

**- నెక్కొండ మండల తహసిల్దార్ వేముల రాజకుమార్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే తీరును అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వరంగల్ పరిశీలించినారు.ఇప్పటివరకు చేపట్టిన సర్వే కార్యక్రమ పద్ధతిని జరిగిన పనిని గ్రామ బౌండరీ సరిహద్దు, మరియు ఇరు గ్రామాల సరిహద్దు, మూడు గ్రామాల సరిహద్దుల గుర్తులను చూచితిరి గవర్నమెంట్ భూముల మరియు ఆస్తుల హద్దులను చూశారు. గ్రామ నివాస ప్రాంత హద్దులను మరియు గ్రామంలో ఉన్న స్కూల్స్ బిల్డింగ్స్, దేవాలయాలు, పోస్ట్ ఆఫీస మొదల గు పాయింట్లు పరిశీలించారు ఇచ్చినటువంటి నోటి సు లను చూచితిరి మోకాపై ఉన్న రిజిస్టర్ ను తనిఖీ చేశారు వెంకటాపురం గ్రామంలో ఇప్పటివరకు జరిగినటువంటి సరే కేవలం 30 శాతం అని ఇంకా 70 శాతం పూర్తి కావాల్సిందిగా ఘటోత్ కవిత సర్పంచ్ కి సహకరిచావలసిందిగా చెప్పారు, తాసిల్దార్ రాజ్ కుమార్ నాయకత్వంలో సర్వే బృందం లో ఉన్నటువంటి జి పి ఓ ఆర్ ఐ మరియు సర్వేర్ల బృందం వారి పనిని చక్కగా చేస్తున్నారని టీం ని అభినందించారు. మిగిలిన సర్వే కూడా తొందరగా పూర్తిగా వించాలని సర్పంచ్ కి గ్రామ పెద్దలకు తెలియపరిచారు ఈ గ్రామం తదనంతరం త్వరలోనే మరో గ్రామాలను చేపట్టాలని వరంగల్ డిఐ రాజేంద్ర చారి సర్వే బృందానికి తెలియపరిచారు ఈకార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ కవిత అఖిల్ జిపిఓ రజిత, రాధిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ ఆర్ఐ నరేందర్, మండల సర్వే యర్ ప్రభాకర్ మరియు లైసెన్స్ సర్వేర్ల బృందం పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా

**• బొబ్బిళ్ళ మురళి గురుస్వామిచైర్మన్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ భవానీనగర్, చౌటుప్పల్**







**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 14:** భవానీనగర్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నూతన ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామితో పాటు ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, పబ్బు రాజు గౌడ్, వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, స్థానిక కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, ధర్మకర్తలు వరకల రవిగౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్‌రెడ్డి, గగులోతు అరుణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, భక్తులు, ఆలయ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు, సానిటరీ మెటీరియల్ పంపిణీ




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పనిచేస్తున్న సిబ్బందికి నూతన దుస్తులు మరియు అవసరమైన సానిటరీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ గర్దాసు విక్రమ్ పేర్కొన్నారు. సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో రక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నూతన దుస్తులు, గ్లౌజులు, మాస్కులు తదితర సానిటరీ సామగ్రిని అందజేసినట్లు తెలిపారు.గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు సిబ్బందితో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయసుధ స్వామి,పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, వార్డు సభ్యులు కంబాలపల్లి సత్తయ్య, రాధారపు మహేశ్,వరికుప్పల స్వామి, నాగలక్ష్మిరాజు ,కప్పల మంగమ్మ రాజు, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను అందంగా తీర్చిదిద్దిన పూర్వ విద్యార్థులు

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు14:** రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలకు మెరుగులు దిద్దిన పూర్వ విద్యార్థులుతాము చదువుకున్న బడిని మర్చిపోకుండా, చదువుల తల్లిని గుర్తు చేసుకుంటూ ఆ పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు.రామన్నపేట నడిబొడ్డున కల కోల్పోయి ఉన్న పాఠశాల భవనానికి రూపురేఖలు మార్చారు. 1974-1976 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఇటీవల గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకొని చదువు సంధ్యలు నేర్పిన పాఠశాలను బాగు చేయాలని నిర్ణయించారు. వీరిలో భాగంగా రామన్నపేటకు చెందిన బట్టె ఈశ్వర్ సొంత ఖర్చుతో పాఠశాల భవనానికి అందమైన రంగులు వేయించాడు. విరిగిపోయిన కిటికీలను బాగు చేయించాడు. అలాగే సోదరుడైన బట్టె లక్ష్మణ్ కూడా తన వంతు సాయం చేస్తామని ముందుకు వచ్చాడు.ఈ పాఠశాలకు బోర్డు అంటే ఎంతో అందంగా ఉంటుందని భావించి కొత్త బోర్డు ను తయారు చేయించాడు. ఇంకేముంది స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఈ పాఠశాల ఎంతో ముస్తాబై ఉంది.ఈ పాఠశాల అందమైన భవనంగా మారడానికి తోటి మిత్రులైన గోదాసు గోపాల్,ఆముద లక్ష్మణ్, ఆరె రమేష్,ఎండి అయూబ్,రహమాన్ కలిసి సహకారం అందించారు.గత నెల రోజుల నుండి సలహాలు సూచనలు అందజేస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారు.ఏది ఏమైనా పూర్వ విద్యార్థులు తమకు విద్యా గ్రంథాన్ని అందించిన పాఠశాలను మరవకుండా బాగు చేసుకోవడం అందరికీ ఆదర్శం.








# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

**- డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము పిలుపునిచ్చారు. కొమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన డివైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువతను మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవల వైపు అడుగులు వేయాలని సూచించారు. యువత ఎదుర్కొంటున్న ఉపాధి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి తదితర సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. యువత సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు క్రీడా మైదానాలు, యువజన కేంద్రాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యువతే దేశ భవిష్యత్తు అని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని శానగొండ రాము అన్నారు. యువజన సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందించిన దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని ఎస్సీ కాలనీ కి చెందిన వంటెపాక లక్ష్మమ్మ మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి దహన సంస్కారాల నిమిత్తం 5000( ఐదు వేయిల రూపాయలు) ఆర్థిక సహాయం చేసి వారి అంతిమ యాత్ర పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన సాయి కుమార్ గౌడ్




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:**రామన్నపేట మండలం గ్రామం బోగారం భువనగిరి పట్టణ కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో బోగారం గ్రామానికి చెందిన మేడి మురళీకృష్ణ స్వప్న దంపతుల కుమార్తెల బర్త్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్ గుంజు ఆంజనేయులు మేడి కృష్ణ కొక్కుల శంకర్ మేడి సుమన్ మేడి శంకర్ చింతల శ్రీను మేడి ముత్తమ్మ మేడి వనజ రత్నం లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# రామన్నపేట పట్టణంలో ఘనంగా తీరంగా ర్యాలీ




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** భారతదేశ ప్రధానమంత్రి మన్య నరేంద్ర మోడీ పిలుపుమేరకు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణంలో తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ గోపగోని ధర్మరాజు మధ్యలపురి ఐలయ్య జల్లా లక్ష్మీనారాయణ సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ రేపాక లింగస్వామి గన్నెబోయిన మధు బిజెపి నాయకులు సురివి హరిబాబు రాపోలు రమేష్ సింగూ శంకర్ రెడ్డి మచ్చ మహేష్ భైరబోయిన రమేష్ ఐలాపురం అశోక్ ఏ నూతల సురేష్ పొట్టబత్తుల వెంకటేష్ చిన్నపాక స్వామి అశోక్ వీరముల సత్యనారాయణ గొరిగే గణేష్ ఈ కార్యక్రమంలో రామన్నపేట జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ మదర్ తెరిసా హై స్కూల్ వివేకానంద హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయవాద ఐక్యతకి నిర్వచనం గా నిలిచారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:**రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యసన కేంద్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం మరియు అధ్యయన కేంద్ర సమన్వయ అధికారి డాక్టర్ జె. చిన్న బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ లేదా దానికి సమానమైన ఓపెన్ ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసిన వారు ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరేందుకు అర్హులని వారు తెలిపారు. రెగ్యులర్‌గా కళాశాలకు హాజరు కాలేక చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, గృహిణులు తమ విద్యను కొనసాగించేందుకు ఇది ఒక చక్కటి అవకాశమని అన్నారు. అభ్యర్థులు 10వ తరగతి, ఇంటర్ మరియు ఇతర విద్యార్హత ధ్రువపత్రాలతో యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని, రామన్నపేట డిగ్రీ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలి. అనంతరం నిర్ణీత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 9 అని తెలిపారు. మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం అధ్యయన కేంద్ర సహాయకులు శ్రీ ఎస్. ఆంజనేయులు 7382929781 ను సంప్రదించాలని

# ఘనంగా మోషన్ ఐఐటీ,నీట్ కాలేజీ ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్

**మెడికల్,ఐఐటి సీట్ల సాధనే**

**మోషన్ కాలేజీ లక్ష్యం**

**విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య కీలకం**

**మోషన్ కాలేజీ ఫ్రేషర్స్ డే వేడుకలో**

**చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ నయీమ్ నగర్ లోని బ్లిస్ బ్యాంకట్ హాల్ మోషన్ ఐఐటీ,నీట్ కాలేజీ ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితానికి ఇంటర్ విద్య టర్నింగ్ పాయింట్ అని చెప్పారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని నిరంతరం కష్ట పడి చదువుతారో ఆ విద్యార్థులు జీవితంలో ఖచ్చితంగా రాణిస్తారు అని అన్నారు. లక్ష్యసాధనలో అపజయాలు కలిగినప్పుడు కుంగిపోకూడదని,పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను










అందించడానికి కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటీ,నీట్ సీట్లు సాధించడమే లక్ష్యంగా మోషన్ విద్య సంస్థను హన్మకొండలో నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటి నుండి ఐఐటీ,మెడికల్ విద్యా కోర్సుల కోసం హైదరాబాద్,విజయవాడ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు. ఐఐటీ,మెడికల్ కు ప్రత్యేక కోట రాజస్థాన్ అధ్యాపకులచే విద్యార్థులకు బోధన,కోటా రాజస్థాన్ నుండి ప్రోగ్రాం,మెటీరియల్ అందిస్తున్నట్లు వివరించారు. మోషన్ కాలేజీ లో తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనుకున్న లక్ష్యం కొరకు ఎన్ని అవంతరా లైనా, విజయం కోసం కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ సంవత్సరం దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీ,ఎన్ఐటి కాలేజీలలో సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులకు మెడిసిన్ సీట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఐదు వేల ప్రోత్సాహక బహుమతితో పాటు శాలువా,షిల్డ్ తో సత్కరించి,అభినందించడం జరిగింది. అనంతరం సంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి,జానపద,ఆధ్యాత్మిక నృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నాయి. కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్,ప్రిన్సిపాల్ మారపల్లి సమ్మయ్య, అధ్యాపకులు నాగ శ్రీనివాస్,శ్రవణ్,వినయ్ చంద్ర, బిక్షపతి,భవాని మేడం కాలేజీ సిబ్బంది శనిగరపు సుమన్,తాల్లపెల్లి రమేష్ గౌడ్,మండల రాజు,అరుణ, మౌనిక,వంశీ,నాగరాజు,మమత,అనిల్,భాస్కర్,యూసుబ్ లతో 300 విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు..

**ములుగు రోడ్డులో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం**

**రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ అభివృద్ధి ఎమ్మెల్యే నాయిని**

**వరంగల్ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు వచ్చేలా ఆధునిక స్కిల్ ట్రైనింగ్..**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు,అధ్యాపకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఈ ఐటీఐకి నూతన భవనం అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే మరో 50 సంవత్సరాల పాటు విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య,శిక్షణ అందించేలా రూ. 25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తాను నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశానని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి,ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రూ. 25 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు. వరంగల్‌లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలు,రైల్వేలు,ఇతర సంస్థల్లో అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే







అన్నారు. ప్రత్యేకంగా రైల్వే రంగంలో భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ అవకాశాలను గుర్తించి,వాటికి అవసరమైన స్కిల్స్‌ను ఐటీఐలోనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. నోటిఫికేషన్లు వచ్చిన సమయంలో స్థానిక యువతకు అవసరమైన అర్హత,నైపుణ్యం ఉండేలా ముందుగానే శిక్షణ అందించాలన్నారు. ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునిక సాంకేతిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని నాయిని తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అందించి,చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగానికి అవసరమైన శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్,మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,ఎయిర్‌పోర్ట్,రింగ్ రోడ్,మాస్టర్ ప్లాన్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఐటీఐలో గతంలో చదివి శిక్షణ పొందిన సుమారు 50 వేల మంది పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించి వారితో అనుసంధానం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో,వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను సంప్రదించి కళాశాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని కోరారు. కళాశాల ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని,ఖాళీ ప్రదేశాలను గ్రీన్ ఏరియాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అభివృద్ధి పనుల కోసం సంబంధిత శాఖలు,కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తాత్కాలిక హామీలకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి,మౌలిక వసతులు,ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతోందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి రూ. 25 కోట్లు మంజూరు చేయడం కూడా అదే దిశలో తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు. వరంగల్ యువతకు నాణ్యమైన సాంకేతిక విద్య,నైపుణ్య శిక్షణ అందించి,స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీఐని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ మంగనూరి చందర్,సురేందర్,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,విజయలక్ష్మి సురేందర్,జక్కుల రవీందర్,బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు గిన్నారపు సంగీత్ నాయకులు అంబేద్కర్ రాజు,గోల్కొండ సాంబయ్య,సృజన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో ఛైర్మన్‌గా చల్లా శ్రీకాంత్ రెడ్డి

**వైస్ చైర్మన్‌గా తుపాకుల శేఖర్, చైర్మన్ వైస్ చైర్మన్‌లను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే తదితర పార్టీ శ్రేణులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 14:** ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా మండల వైస్ చైర్మన్ గా సీనియర్ నాయకుడు తుపాకుల శేఖర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇరువురిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి స్థానిక ఎమ్మెల్యే గెలుపులో మండలాల వారిగా తన వంతు కృషిని అందజేసిన శ్రీకాంత్ రెడ్డి



అదే విధంగా తుపాకుల శేఖర్ లకు తగిన గుర్తింపు లభించడం పట్ల పార్టీ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒకరు కష్టపడితే అందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, చిలకమర్రి గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పలు గ్రామాల రైతులు తదితరులు సన్మానించారు.



# నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి

**వ్యవసాయ విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ప్రాక్టికల్ అవగాహన కల్పించాలి**

**పరిశోధన ఫలితాలను రైతులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలి**

**మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**





**తొలి అక్షరం /ఖమ్మం/ మధిర, ఆగస్టు -14:** మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం సేవలు రైతులకు మరింత చేరువ చేసి నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టి పంటల్లో అధిక దిగుబడులే లక్ష్యంగా పరిశోధనలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మధిర పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రం వ్యవసాయ పాలిటెక్నిక్ ను జిల్లా కలెక్టర్ శు క్రవారం సందర్శించారు. పరిశోధన కేంద్రంలో కొనసాగుతున్న పరిశోధనలు, ఎల్నినో ప్రభావంకు అనుకూలమైన విత్తనాల సరఫరా, విత్తనోత్పత్తి, పంటల సాగు, మౌళిక వసతులు, సిబ్బంది వివరాలు, వ్యవసాయ పాలిటెక్నిక్‌లో అందిస్తున్న కోర్సులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు.వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు కలెక్టర్‌కు కేంద్రం ఏర్పాటు, ప్రధాన లక్ష్యాలు, ఇప్పటివరకు చేపట్టిన పరిశోధన కార్యకలాపాలు, వివిధ పంటలలో అభివృద్ధి చేసిన సాంకేతికతలు, విత్తనోత్పత్తి తదితర అంశాలను వివరించారు. మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభం తర్వాత జొన్న, పప్పుధాన్యాలు, ప్రస్తుతం పెసర, మినుము పంటలపై ప్రధానంగా పరిశోధనలు, విత్తనోత్పత్తి కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు శాస్త్రవేత్తలు కలెక్టర్ కు వివరించారు.కేంద్రంలో పెసర, మినుము, కంది, జొన్న, వరి తదితర పంటల్లో పరిశోధనలు, నాణ్యమైన బ్రీడర్, ఫౌండేషన్ విత్తనాల ఉత్పత్తి చేపడుతున్నట్లు తెలిపారు.తర్వాత వ్యవసాయ క్షేత్రంలో 202627 సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించి అందుబాటులో ఉన్న విత్తన నిల్వలు, ఉత్పత్తి లక్ష్యాలను పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, పెసర, మినుము పంటల్లో అధిక దిగుబడులు, తెగుళ్లు, పురుగులను తట్టుకునే రకాలను అభివృద్ధి చేయడం, వరి మాగాణి పరిస్థితుల్లో పప్పుధాన్యాల సాగుపై పరిశోధనలు చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు.మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా అభివృద్ధి చేసిన వీ++-385 (మధిర పెసర01), వీ++-389 (మధిర పెసర389), వీదీ+-1070 (మధిర మినుము01), వీదీ+-1080 (మధిర మినుము1080) వంటి రకాల వివరాలను, పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేస్తున్న కొత్త వంగడాలు, సాగు పద్ధతులు, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే విధానాలు, పంటల ఉత్పాదకత పెంపునకు చేపడుతున్న ప్రయోగాలను రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశోధన ఫలితాలు ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.నాణ్యమైన విత్తనోత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పప్పుధాన్యాల సాగు విస్తరణకు అనువైన సాంకేతికతలు, అధిక దిగుబడినిచ్చే రకాలు, పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం మధిర వ్యవసాయ పాలిటెక్నిక్‌ను కలెక్టర్ సందర్శించారు. కళాశాలలో అందిస్తున్న అగ్రికల్చర్ డిప్లొమా కోర్సు, విద్యార్థుల ప్రవేశాలు, బోధనా సిబ్బంది, ప్రాక్టికల్ శిక్షణ, విద్యార్థులకు అందుతున్న ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వ్యవసాయ పాలిటెక్నిక్‌లో విద్యార్థులకు పంటల సాగు, వ్యవసాయ సాంకేతికత, యాంత్రీకరణ, ఉద్యానవనం తదితర అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. వ్యవసాయ విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవం కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సూక్ష్మ సేద్యం, విత్తనోత్పత్తి, పంటల సంరక్షణ, మార్కెటింగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె. రుక్మిణి దేవి, మధిర తహసీల్దారు రాంబాబు, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత ప్రెసిడెంట్ మెడల్ అందుకున్న జోగుల నరసయ్య డిసిపి

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 14:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల నరసయ్య అడిషనల్ డిసిపి భారత దేశం 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యున్నత ప్రెసిడెంట్ మెడల్ అందుకోవడం జరిగినది. రామన్నపేట మండలానికి లక్ష్మాపురం గ్రామానికి గర్వకారణమని ఈ ప్రాంత ప్రజలు తెలిపినారు. జోగుల నరసయ్య కుటుంబ నేపథ్యం రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రామలింగయ్య నాలుగవ కుమారుడు జోగుల నరసయ్య సోదరులందరూ పోలీస్ శాఖలు లా అండ్ ఆర్డర్ సేవలలో పనిచేయడం విశేషం. విధినిర్వహణలో భాగస్వామ్యంగా ఉంటూనే లక్ష్మాపురం గ్రామం అభివృద్ధిలో తన వంతు బాధ్యత నిర్వహిస్తున్నారు.

# హైదరాబాద్‌లో పూలే దంపతుల విగ్రహావిష్కరణ

**• పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు24:** సామాజిక సంస్కర్తలు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్‌లోని ఐమ్యాక్స్ సర్కిల్ ఎదురుగా హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఆర్. కృష్ణయ్య, సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, మందుల సామేల్, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు పూలే దంపతుల సేవలను స్మరించుకున్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను సమాజంలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం సమీపంలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సామాజిక సంస్కరణల చరిత్రకు గుర్తుగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.


# కాబోయే నూతన వధూవరులను ఆదిత్య ఫంక్షన్‌లో ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/ నెక్కొండ ఆగస్టు 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెద్ద కొర్పోల్ మాజీ ఎంపీటీసీ కర్ర సుకన్య -చెన్నారెడ్డి ల కుమారుడు నాగరాజు రెడ్డి -లాస్య రెడ్డి ల ఎంగేజ్మెంట్ కార్యక్రమం లో పాల్గొని కాబోయే నూతవదువరులను ఆశీర్వాదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మన్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బాధవత్ బీమన్నా,బొడ్డుపెల్లి యాదగిరి,దయ్యాలా వెంకన్న,బాధవత్ వెంకటేశ్వర్లు,పోరండ్ల రాంచంద్రం గాజుల రాము,అంబాలా శ్రీను, గై రాజేందర్, బొడ్డుపల్లి రాజు బాధవత్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

# ఏది స్వతంత్రం?



బక్కచిక్కిన రైతు కడుపు
నిండలేదు,
మట్టిని నమ్ముకున్న
ప్రాణం నిలవలేదు.
నింగికెగిరే ధరల
ముందు పేదరికం
వంగిపోయింది,
కాలాలు
మారుతున్నా...
ఈ దేశపు నగ్న సత్యం
మాత్రం మారలేదు!
కనుపాపల్లో వెలుగులు
నింపాల్సిన రాత్రుల్లో,నడిరోడ్డుపై ఆడపిల్ల అడుగులకి
భయం తోడైంది.కలం మారింది, కాలం మారింది...
కానీ స్వచ్ఛమైన స్వేచ్ఛను కోరుకునేస్త్రీ మూర్తి హృదయ
ఆక్రందన మారలేదు!
సరిహద్దుల్లో సైనికుడు రక్తం చిందిస్తుంటే,
స్వదేశంలో మనుషులు కులమతాల పేరిట
తెగబడుతున్నారు.
విజ్ఞానం కొత్త శిఖరాలను తాకుతున్న వేళ,
మనుషుల మనస్సుల్లో పెరిగిన ద్వేషపు గోడలు మారలేదు!
ఎన్నికల వేళ ఉచితాల హరివిల్లులు,
గెలిచిన మరుక్షణం మాయమయ్యే హామీలు.
మేడల రంగులు మారాయి తప్ప,
గుడిసెల కప్పుల నుండి కారే కన్నీరు మారలేదు!
రాజకీయ నాయకుల బతుకులు తప్ప... మారని రైతుల
బతుకులు : మురళి సింగర్

# షాద్ నగర్ పట్టణంలో శ్రీ వసుంధర మ్యాచింగ్ అండ్ బొటిక్ సెంటర్‌ను ప్రారంభం

**- శ్రీ వసుంధర మ్యాచింగ్ అండ్ బొటిక్ సెంటర్‌ను ప్రారంభించిన జాతీయ బీసీ సేన అధ్యక్షుడు బర్క కృష్ణ**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు14:** షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో శ్రీ సత్యనారాయణ టెంపుల్ కమాన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వసుంధర మ్యాచింగ్ అండ్ బొటిక్ సెంటర్‌ను జాతీయ బీసీ సేన అధ్యక్షుడు బర్క కృష్ణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అవసరమైన మ్యాచింగ్ మెటీరియల్, బొటిక్ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ దంపతులు ప్రారంభించిన ఈ నూతన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జయ శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గిరిబాబు, కోర్ కమిటీ నెంబర్ చిన్న బాలరాజ్,చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,షాబాద్ మండల్ యూత్ అధ్యక్షుడు అజయ్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మహేందర్,ప్రధాన కార్యదర్శి విట్టలయ్య,రామకృష్ణ, షాద్న గర్ టౌన్ అధ్యక్షురాలు కే సరస్వతి,ఉపాధ్యక్షురాలు పద్మ, షాద్నగర్ 9 వార్డ్ కౌన్సిలర్ పేట అశోక్, 18 వ వార్డు కౌన్సిలర్ చందూలాల్,బీసీ ఎస్సీ ఎస్టీ, సమాజ్ వాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాకేష్, మండల అధ్యక్షులు కే చెన్నయ్య,జిల్లా నాయకులు నరేష్,రాజు ,శంకర్, శేఖర్ అప్ప,పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల ఫోరం, పంచాయతీ కార్యదర్శుల సమావేశం

**- పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజ్ ఐఏఎస్.**



**తొలి అక్షరం/ నెక్కొండ ఆగస్టు 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో కమిషనర్ పంచాయతీ రాజ్ దివ్య దేవరాజన్ ఐఏఎస్ గూగుల్ మీట్ తీసుకోవడం జరిగింది.ఇందులో చెప్పిన ముఖ్య విషయాలు.1 చేయూత పెన్షన్ల ఎంపిక లో తీసుకోవలసిన ముఖ్య అంశాల గురించి చెప్పడం జరిగింది.చేయూత పెన్షన్లు లో ఒంటరి మహిళ,వితంతు,కల్లుగీత కార్మికులు,చేనేత కార్మికులు,బోదకాలు,ఉన్నవారికి పెన్షన్ అందేటట్లు అప్లికేషన్లు ఈనెల 31వ తేదీ లోపు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ తెలియజేయడం జరిగింది. అర్హత కలిగినటువంటి పెన్షన్ దారులు ఒక్కరు కూడా మిస్ కాకుండా కచ్చితంగా ఎంపిక చేయాలని,ఈ బాధ్యత అంతా కూడా సర్పంచులు తీసుకొని చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్ ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భూక్య రమేష్ రాథోడ్, సర్పంచులు రవికుమార్ వగ్య నాయక్ రవికుమార్ సూర్య భాయ్, చిన్నకోర్పోల్ సర్పంచ్ బానోత్ బద్రు అనిత,కవిత అఖిల్,నిరోషా శ్రావణ్, అశోక్, చాగంటి మమతా తిరుమల్, వీరన్న మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చింతకుంట తండాలో విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ

**ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ దేవి రామ్‌చరణ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు14:** జిల్లేడు చౌదరిగూడెం మండల పరిధిలోని చింతకుంట తండాలో సర్పంచ్ దేవి రామ్‌చరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులతో పాటు విద్యా సామగ్రిని ప్రభుత్వం అందిస్తోందన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శ్వేత, మాలతి, అంగన్‌వాడీ సిబ్బంది వసంత, సోనా, వార్డు సభ్యులు తులసి రాం, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ, గ్రామస్తులు మాన్య, చందు, బాల్యా, హర్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ ఎన్నిక





**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్టు 14:** దంతాలపల్లి మండలంలోని రామవరం గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు దంతాలపల్లి మండల అధ్యక్షులు కొడుపుగంటి హరికృష్ణ ఆధ్వరంలో నూతన గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది రామవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్త విజయ్ ఉపాధ్యక్షులు బోల వెంకన్న ప్రధాన కార్యదర్శి దుడ్డి కిరణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుండి సందీప్ బీసీ సెల్ అధ్యక్షులు ఇండ్ల కృష్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పగిడిపల్లి శీను కిసాన్ సెల్ అధ్యక్షులు చాపల పట్టాభి సోషల్ మీడియా అధ్యక్షులు దైద వెంకన్న ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఏఎంసి వైస్ చైర్మన్ భట్టు నాయక్. సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు దామోదర్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్. సాధులింగారెడ్డి కసిరెడ్డి నవీన్ రెడ్డి భూపాల్ రెడ్డి మద్దుల రామిరెడ్డి నెమ్మది యాకయ్య కోమటి మురళి దుండి వెంకటేశ్వర్లు రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నీర్నంల గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**- ఆవుల లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** రామన్నపేట మండల ప్రజలకు నీర్నంల గ్రామ ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**- గర్దాస్ విక్రమ్సర్పంచ్ ఇంద్రపాలనగరం**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:**రామన్నపేట మండల ప్రజలకు ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

# మా ఊరి విశిష్టత

రాముడు పాదం మోపిన నేల మాది
నందీశ్వరుడు నడియాడిన ఇల ఇది
నరసింహుడు కొలువైన కోవెల గలది
గొల్లరాజుల గొప్పతనాన్ని చాటిన వసుధ
ఇది

సరస్సులో సాని
సరదాగా ఊగిన రాతి ఊయల గలది
కాకతీయుల కాలం నాటి
కళాఖండాలు కలిగిన
నేలమాళిగల ధరణి ఇది

12వ శతాబ్ద నతవాడీల పాలనలో
కేంద్రంగా బాసిల్లిన గ్రామం మాది
మైలమాదేవి రుద్రసేనాలు వేయించిన
శిలా శాసనాలు నేటికి సజీవ సాక్ష్యాలుగా
నిల్చున్న ప్రాంతం ఇది

తొలుత తెనుగు పత్రికను నెలకొల్పిన
కావ్యకర్తల ఆవాస పీఠం
కవి సోదరుల కవితాలయ నికేతనం
మా ఊరి కీర్తి కిరీట శికరం
మా గ్రామానికి ఇది గర్వకారణం

నాడు కాకతీయులకు నిలయం ఈ ఊరు
నేడు కళాకారుల నెలయం మా ఊరు
క్రీడా కెరటాలను అందించిన అవని మాది
రాజకీయ ఉద్దండులను
తయారు చేసిన, చేస్తున్న పుడమి ఇది

నాటి కాకతీయుల స్థావరం
నేటి పాఠశాల ఆవరణం
పక్కనే గ్రంధాలయం
మొక్కనికే భక్తాంజనేయం

శతాదిక కుంటలు
పంచ పుష్కరిణీలతో
అలలారే ఊరు
పాడిపంటలకు కొదువలేదు ఏనాడు

సప్తఋషులు సంకల్పించి నెలకొల్పిన
సరపురంలో హనుమ తస్కరణకు గురైనా
గంగాదేవమ్మ గడపదాటినా
గంపెడు కళ్ళతో కాపలా కాస్తుంది
ముగ్గురమ్మాల మూలపుటమ్మ
మా ఊరి ముత్యాలమ్మ

హలం పట్టి పొలం దున్నగా
హరి హరాంటు ఉద్భవించి
రామలింగేశ్వర స్వామిగా
కొలువు తీరిన భువి ఇది

నల్ల గిరిలో నటరాజు భంగిమతో
బేడి చెఱువు గుట్టలో భోలా శంకరుడుగా
గుండి చెఱువు గుబ్బలిలో
వెండి వెలుగులు వెదజలల్లె
వేంకటేశ్వరుడుగా
ఫకీర్ టెక్కలిలో

కాలజ్ఞానాన్ని రాసిన పోతులూరి
ఇలా నలుదిక్కుల దర్శనమిచ్చే దైవాలు

దేవదేవుళ్లకు నిలయం ఈ ఊరు
దానికి నిదర్శనమే ఈ గిరకతాళ్లు

మా ఊరు చుట్టూరా తటాకాల తాకిడి
ఐనా
ముప్పెరుగని మెప్పైన పురము మాది
ఇదే మా ఊరు ఇనుగుర్తి
అదే నా పేరు రఘుపతి

( నోట్ : - గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా ఇనుగుర్తి గ్రామ ఘనచరిత్ర )- మీ రఘు బూర



# తులసి మండల సమాఖ్య 10వ వార్షికోత్సవ సభ

**తొలి అక్షరం /పెద్దవంగర ఆగస్టు 14:** మండలంలోని సాయి గార్డెన్ లో జరిగిన తులసి మహిళా సమైక్య 10వ వార్షికోత్సవ సభ సమావేశంలో సభ అధ్యక్షురాలు భద్రమ్మ ముఖ్య అతిధిగా పెద్దవంగర గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాతం మాట్లాడుతూ తులసి మండల సమాఖ్య సభ్యురాళ్లకు, ముఖ్య అతిథి సర్పంచ్ ముద్దసాని పారిజాతం తులసి మండల సమాఖ్య 10వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా గర్వంగా ఉంది. 10 సంవత్సరాల క్రితం 5 మందితో మొదలైన మన ప్రయాణం ఇవాళ 5000 మంది అక్కల బలంగా ఎదిగింది. ఇది నా ఒక్కదాని విజయం కాదు, మనందరి కృషి ఫలితం.అనీ అన్నారు సమాఖ్య - మన ఆత్మగౌరవం పూర్వం అక్కలు ఇంట్లోనే ఉండేవారు. డబ్బు కోసం భర్త చేతిలో చేయి చాచేవారు. కానీ సంఘంలో చేరిన తర్వాత నెలకు 1000 రూపాయలు పొదుపు చేస్తున్నాం. బ్యాంకు నుంచి రుణం తీసుకొని ఆవులు కొన్నాం, కుట్టు మిషన్లు కొన్నాం, చిన్న వ్యాపారాలు పెట్టాం. ఈరోజు





మన సంఘం పేరుతో బ్యాంకులో 2 కోట్ల లావాదేవీలు ఉన్నాయి. ఇది సాధారణ విషయం కాదు.అన్నారు 10 ఏళ్లలో మనం సాధించినవి ఆర్థిక స్వావలంబన అక్కలకు సున్నా వడ్డీ రుణాలు ఇప్పించాం. పిల్లల చదువు సంఘం తరపున పిల్లలకు నోట్ బుక్స్, ఫీజులు కట్టించాం. సమస్యల పరిష్కారం గృహ హింస, కట్నం, డ్రగ్స్ విషయంలో మనమే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాట్లాడాలి అన్నారు ఈ వేదిక నుంచి తీర్మానం చేస్తున్నా: ప్రతి అక్క ఇంట్లో డ్రగ్స్ గురించి మాట్లాడాలి. పిల్లల ఫోన్ చెక్ చేయాలి. అనుమానం వస్తే వెంటనే స్థానిక ఎస్ ఐ గారికి చెప్పాలి.మనం గట్టిగా ఉంటేనే ఊరు బాగుపడుతుంది.10 ఏళ్లు పూర్తి చేసుకున్నాం. వచ్చే 10 ఏళ్లు "డ్రగ్స్ రహిత తులసి మండలం" కోసం పని చేద్దాం. ప్రతి ఒక నాయకురాలు పాల్గొనాలి . అప్పుడే మన సమాఖ్య లక్ష్యం నెరవేరుతుంది.అన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మెస్ కార్యదర్శి అనూష. కోశాధికారి సునీత. ఎ పి ఎం పాషా. శ్రీనిధి మేనేజర్ సంధ్య. సీసీలు సుజాత. ఉమారాణి. సుధాకర్. వివో సంఘ అధ్యక్షులు సంధ్య. ఆపరేటర్ అనిల్. ఎం ఎస్ ఏ ఆశలత. వివిధ గ్రామాల వివో అధ్యక్షులు కార్యదర్శి లు కోశాధికారి లు పాల్గొన్నారు

# గ్రామీణ తపాల ఉద్యోగులను 8వ పే కమిషన్‌లో చేర్చాలి

**• సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గ్రామీణ తపాల ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వారిని 8వ పే కమిషన్ పరిధిలోకి తీసుకురావాలని అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...2026 మే 23 నుంచి 25 వరకు తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరిలో జరిగిన అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ మహాసభల్లో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం,తపాలశాఖ జూలై 14న అధికారికంగా ఆ కార్యవర్గాన్ని ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు.తెలంగాణ పోస్టల్ సర్కిల్ కు చెందిన హనుమకొండ డివిజన్ గర్మిళ్ళపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్ గా పనిచేస్తున్న బొద్దున వెంకటేశ్వర్లు




వరుసగా రెండోసారి ఆలిండియా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తెలంగాణకు గర్వకారణమని పేరొ పేర్కొన్నారు.తమిళనాడుకు చెందిన సి.కె. సుబ్రమణి జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్నారని తెలిపారు.నూతన జాతీయ కార్యవర్గంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన సీబీ తివారి,పశ్చిమ బెంగాల్ కు చెందిన సజురూల్ ఇస్లాం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా,జార్ఖండ్ కు చెందిన అజయ్ కుమార్ సింగ్,బిహార్ కు చెందిన మధురా సింగ్,మధ్యప్రదేశ్ కు చెందిన రామ్సింగ్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారని వివరించారు.అలాగే మహారాష్ట్రకు చెందిన ఏ.బి.రావత్,కేరళకు చెందిన గోపాల్ కృష్ణ నాయర్,హర్యానాకు చెందిన విజయ్ శర్మ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలుగా,ఛత్తీస్గ డ్ కు చెందిన నారాయణ్ చౌదరి ట్రెజరర్ గా,పంజాబ్ కు చెందిన జస్బీర్ సింగ్ అసిస్టెంట్ ట్రెజరర్ గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.గ్రామీణ తపాల ఉద్యోగులకు 8వ పే కమిషన్ ప్రయోజనాలు,మెడికల్ సౌకర్యం,గ్రూప్ ఇన్సూరెన్స్,రూ.10 లక్షల గ్రాట్యుటీ,లీవ్ ఎనా క్యాష్మెంట్,పదవీ విరమణ అనంతరం పెన్షన్ తో పాటు వైద్య సదుపాయాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఉద్యోగుల హక్కుల కోసం పోరాడినందుకు అకారణంగా విధుల నుంచి తొలగించబడిన సంఘం మాజీ జనరల్ సెక్రటరీ ఎస్.ఎస్.మహాదేవయ్యను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాతీయస్థాయి నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం, తపాలశాఖకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని బొద్దున వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ పెరుమాండ్ల తిరుపతి,డివిజన్ అధ్యక్షులు బాపూజీ,ట్రెజరర్ ఆనందం, శ్రీలత,అజీజ్,శ్రీనివాస్,అశోక్,భోగ స్వామి, సంపత్,అప్సర్,యూసుఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# 34 గంటల సుదీర్ఘ గాన విభావరి

## - డా. చందోలు ప్రసన్నకు ఐదు అంతర్జాతీయ రికార్డులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు14:** హిమాయత్‌నగర్‌లోని శ్రీముఖ్ కాంప్లెక్స్‌లో గల అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో ప్రసన్న ఆరోహి ఆర్ట్స్,కల్చరల్ సొసైటీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ డా. చందోలు ప్రసన్న ఐదు రికార్డులను సొంతం చేసుకున్నారు. 34 మంది నేపథ్య గాయకుల 351 పాటలను 5 విభిన్న భాషల్లో 34 గంటల పాటు నాన్‌స్టాప్‌గా ఆలపించి ఈ ఘనత సాధించారు.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (హై అచీవర్),ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్(బెస్ట్ పెర్ఫార్మర్), ఇంటర్నేషనల్ బుక్ ప్లాటినం ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ డైమండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ విల్సన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ రికార్డులను ధ్రువీకరిస్తూ పురస్కారాలను అందించారు.



### ఘనంగా ప్రారంభం.. ప్రముఖుల ప్రశంసలు:

ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్ఎల్‌సి సిరికొండ మధుసూదనాచారి, పూర్వ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.

### సాహసోపేతమైన కృషి:

ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత డా. రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ.. రికార్డులను సవాలుగా తీసుకొని సాధించిన డా. ప్రసన్న కృషిని అభినందించారు.

### నూతన కళాకారులకు ప్రోత్సాహం:

తెలంగాణ ప్రభుత్వ టూరిజం, భాషా సాంస్కృతిక శాఖ సలహాదారు దరువు అంజన్న, 'మా' కార్యవర్గ సభ్యులు, నటుడు చింతకుంట మాణిక్‌రావు మాట్లాడుతూ.. తనలోని కళను నిరూపించుకోవడమే కాకుండా కొత్త కళాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు.

### ప్రత్యేకతను చాటుకున్నారు:



సినీ నటులు రమాకాంత్, గుర్రపు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రసన్న తనలోని ప్రత్యేకతను చాటుకుని ఈ రికార్డులను సొంతం చేసుకున్నారన్నారు.

### వేడుకగా జన్మదినోత్సవాలు:

ఇదే వేదికపై సినీ నటుడు, నిర్మాత శేషు కుమారుడు అజిత్ చౌదరి (అమెరికా) జన్మదిన వేడుకలతో పాటు సంస్థ సెక్రటరీ డా. చందోలు ప్రసన్న, ప్రోగ్రామ్ కన్వీనర్ డా. ఆలూరి విల్సన్ల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సినీ నటి మనీషా, సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ పి.వి.పి. ఆంజనీకుమారి, డా. ఎన్. ఇందిర, హైకోర్ట్ అడ్వకేట్ శుభప్రద పుల్లా, మ్యూజిక్ డైరెక్టర్ గంటా రమేష్, సామాజిక వేత్తలు హేమంత్, రమణయ్య, సంస్థ ఉపాధ్యక్షులు చందోలు ప్రేమ్‌చంద్, మెడిటేషన్ టీచర్ కుంచపు రమ పాల్గొని విజేతను ఆశీర్వదించారు. తన విజయంపై డా. చందోలు ప్రసన్న సంతోషం వ్యక్తం చేస్తూ, కార్యక్రమ కన్వీనర్ డా. ఆలూరి విల్సన్‌కు, పాల్గొన్న గాయనీ గాయకులకు, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాటిబండ్ల మహేష్, గాయకులు విప్లవ దత్, రణధీర్, నాగేశ్వర్‌రావు, చందోలు మేఘనలతో పాటు 50 మందికి పైగా కళాకారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు పోలీస్ సేవా పతకం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు14:** శాంతిభద్రతల నిర్వహణ ఒకెత్తైతే...నిమిషం క్షణం తీరిక లేకుండా సాగే నగర ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం మరో ఎత్తు రద్దీ సమయాల్లో ట్రాఫిక్ చిక్కులను అధిగమిస్తూ...నిరంతరం రోడ్లపైనే ఉంటూ ప్రజలకు సేవలందించడం అంత తేలికైన విషయమేమీ కాదు. అలాంటి సవాళ్లతో కూడిన స్థానంలో ఉంటూ..తనదైన శైలిలో విధులను నిర్వర్తించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు. తాజాగా ఆయన సేవలకు తగిన గుర్తింపు లభించింది.విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, అంకితభావానికి గానూ ఉన్నతాధికారులు ఆయనను ప్రతిష్టాత్మక పోలీస్ సేవా పతకంతో సత్కరించారు.

### సిబ్బంది సహకారమేనా బలం: సీఐ నాగరాజు

ఈ గౌరవం తనకు దక్కడం వెనుక తన సిబ్బంది కష్టం, ప్రజల సహకారమే ప్రధాన కారణమని చెప్పారు. నా విధులను సక్రమంగా నిర్వహించడానికి ఎల్లప్పుడూ శ్రమించాను.ఈ ప్రయాణంలో నా ఉన్నతాధికారుల మార్గదర్శనం నాతో పాటు రాత్రింబవళ్లు కష్టపడే ఉప్పల్ ట్రాఫిక్ సిబ్బంది అంకితభావం మరువలేనిది. వారందరి సహకారం తోనే ఈ పురస్కారాన్ని అందుకోగలిగాను. నన్ను గుర్తించిన ఉన్నతాధికారులకు,నిరంతరం అండగా నిలిచిన నా బృందానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

**-జి. నాగరాజు, ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్**

ఎంతోమంది అధికారులకు ప్రేరణగా నిలుస్తూ,ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న నాగరాజు కి పోలీస్ సేవా పతకం రావడం పట్ల పలువురు సహచర అధికారులు,
స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ కమిటీ ఎన్నిక





**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్టు 14:** దుబ్బ తండ.మేగ్య తండా. రేఖ తండా గ్రామపంచాయతీకి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు కార్యదర్శి యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సోషల్ మీడియా పదవులకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా బానోతు. రవీందర్ ఉపాధ్యక్షుడుగా బానోతు వెంకన్న. కార్యదర్శి. బానోతు రవి. ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శిగా మాలోత్ సరళ. సోషల్ మీడియా బానోత్ రాజేందర్. లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షులు కొడుపు గంటి హరికృష్ణ. ఏఎంసి వైస్ చైర్మన్. భట్టు నాయక్. సర్పంచ్ గుగులోత్ మంగీలాల్. సర్పంచ్ల ఫోరం దామోదర్ రెడ్డి. జిల్లా కార్యదర్శి కొమ్మినేని సతీష్ నవీన్ రెడ్డి.ఉప సర్పంచ్. రోజా.వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దోర్నాల ఉదయ్ కుమార్



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగష్టు 14:** చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ గ్రామంలోని బాపూజీ కాలనీ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దోర్నాల ఉదయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులందరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గత 27 సంవత్సరాలుగా బాపూజీ కాలనీలో గణపతిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంప్రదాయాన్ని మరింత ఘనంగా కొనసాగిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణపతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు దోర్నాల ఉదయ్ కుమార్ తెలిపారు.అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దోర్నాల ఉదయ్ కుమార్‌కు కాలనీ ప్రజలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## - దేవలమ నాగారం జిల్లా పరిషత్, జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ: సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 14:** ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామం జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత ఏకరూప దుస్తులను సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బడిఈడు వయస్సు కలిగిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం అందించి విద్యార్థులకు వారానికి మూడు సార్లు గ్రుడ్లు అందిస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ అమరావతి, దోనూరి కిరణ్ రెడ్డ, పాక రాము, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గట్టు ప్రియాంక, మండల పరిషత్ పాఠశాల చైర్మన్ బొమ్మ సుగుణమ్మ, బొమ్మ రాములు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా త్రివర్ణ పతాక ర్యాలీ

## - ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్

**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చౌటుప్పల్ బస్టాండ్ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు త్రివర్ణ పతాక ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీలో పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ కుమార్ హాజరై విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యత, ఐక్యతా భావాన్ని పెంపొందించేలా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేతబూని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ మొత్తం ప్రశాంత వాతావరణంలో ఉత్సాహభరితంగా కొనసాగింది.



# ఓ కుటుంబ కథా చిత్రమ్...
## విశ్వనాథ్ అండ్ సన్స్

కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా?

సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో కూడిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్ధం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా



ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె కూతురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు కూడా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.

# అతీంద్రియ శక్తుల హార్రర్ స్టోరీ అగథ

ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌కు క్యూ కట్టాయి. వాటిలో 'అగథ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందుకే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగథ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ కూతురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?ఇంతకీ అగథ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగథకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత కేవలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగథ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో కూడిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకూ లక్ష్యాన్ని
అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగథ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగథ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగథ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే




హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో కాలయంత్రంతో ప్రతినాయకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూతిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శకుడిగా సినిమాపై ప్రభావం చూపించారు ఎం.ఎస్.రాజు. అతీత శక్తులతో కూడిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించినా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే, దర్శకుడిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.




# టాక్సిస్ కోసం కియారా చాలా కష్టపడింది
## నటుడు యశ్ ప్రశంసలు



సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ఇక ఇటీవల బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోనూ కియారను యశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. వీటిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

# 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'
## గా విక్టరీ వెంకటేశ్.. పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!




విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం. ఇప్పటికే ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండుగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన క్రేజీ కాంబినేషన్ అధికారికంగా పట్టాలెక్కింది. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే చార్మింగ్ హీరో శర్వానంద్, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో కూడిన ఎంటర్‌టైనర్లను తెరకెక్కించే ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తొలిసారిగా కలిసి పనిచేస్తున్నారు. వీళ్లిద్దరి కలయికలో రాబోతున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కుతుండగా తాజాగా ఈ సినిమా టైటిల్‌తో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక ఈ సినిమాకు మేకర్స్ 'జార్జ్ క్రిష్' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, శర్వానంద్ ఎనర్జిటిక్ యాక్టింగ్ ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. సినిమా ప్రారంభోత్సవ రోజే విడుదల తేదీని ప్రకటించి మేకర్స్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈ పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. లాంచింగ్ రోజే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది.

